ong-5_ong-5.qxd 1/10/2026 10:39 PM Page 1



# ఈనెల 12న నిర్బంధ చట్టానికి వ్యతిరేకంగా ధర్నాలు

- 14న కార్పొరేట్ అనుకూల చట్టాల ప్రతులను భోగి మంటలలో దగ్ధం



**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్రంలో తెలుగుదేశం నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ప్రజా సమస్యలపై పోరాడే శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల జేఏసీ, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో రైతు సంఘం నాయకులు అప్పలరాజు పై పీడీ యాక్ట్ పెట్టడంతో ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనితీరు అద్దం పడుతుందన్నారు. 19 కేసులు ప్రజా సమస్యలపై పనిచేసిన కేసులేనన్నారు. వాటిలో 13 కేసులు కొట్టివేశారు అన్నారు. నాలుగు కేసులు ఇంకా పరిశోధనలో ఉన్నాయన్నారు. అనకాపల్లి మిట్టల్ ఐరన్ కంపెనీకి, బల్క్ డ్రగ్ కంపెనీకి రైతుల భూములు కట్టబెట్టడాన్ని సంయుక్త కిసాన్ మోర్చా, పలు రైతు సంఘాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. హోమ్ మినిస్టర్ అనిత ప్రాతినిధ్య ఊహిస్తున్న జిల్లాలో ఆమెకు అంత నిరసనసగా తట్టుకోలేక, కార్పొరేట్లకు రైతుల భూములు కట్టపెట్టేందుకు, వారి మెప్పు పొందేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంఘం నాయకుడు అప్పల రాజు పై పీడీ యాక్ట్ పెట్టారని విమర్శించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, సిఐటియు నాయకులు కల్పన, సుబ్బారావు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఎం ఎస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## తక్కెళ్ళపాడులో కవనెంట్ చర్చిని ప్రారంభించిన ఎస్సై అజయ్‌బాబు

- ఘనంగా చర్చి ప్రారంభోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 10, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పి.తక్కెళ్ళపాడు గ్రామంలోని క్రిస్టియన్‌పాలెంలో శనివారం నాడు నూతనంగా నిర్మించిన కవనెంటు చర్చిని సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ విలియం అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని సంఘ నాయకులు ప్రేముల పెద్ద బ్రహ్మయ్య తదితరులు పర్యవేక్షించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు తక్కెళ్ళపాడు గ్రామ నేత జిల్లా టీడీపీ నాయకులు కుంచాల రాజు, సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ మరొక ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ విలియం ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ చర్చి నిర్మాణానికి జడ్పీ నిధులతో పాటు దాతలు జిల్లా టీడీపీ నాయకులు కుంచాల రాజు తదితర దాతలు



చేయూతనందించారు. కొన్ని అధికార పర్యటనలు వల్ల చర్చి ప్రారంభోత్సవానికి సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ హాజరు కాలేకపోయారని జిల్లా టీడీపీ నాయకులు కుంచాల రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాల అభ్యున్నతకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన శక్తివంతున పాటుపడుతున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని తాను ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు దాత జిల్లా టీడీపీ నాయకులు కుంచాల రాజు వెల్లడించారు. అనంతరం ప్రార్ధన పరులకు, గ్రామస్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. చర్చి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రేమల పెద్ద బ్రహ్మయ్య తన ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవనెంట్ చర్చిస్ డైరక్టర్ సీహెచ్ ఇజ్రాయిల్, సీనియర్ పాస్టర్ కొమ్మూరి రమేష్, పలు గ్రామాల పాస్టర్లు, తక్కెళ్ళపాడు గ్రామ నాయకులు బొడ్డపాటి చలపతిరావు, బొలినేని వెంకటేశ్వర్లు, ఆలూరి వెంకటేశ్వర్లు, బండారు రత్తయ్య, గోరంట చిరంజీవి, కొల్లి రాజేష్, కొల్లి లక్ష్మీ నారాయణ, సర్వేపల్లి శ్రీను, నువ్వుల వెంకటరావు, సంఘ పెద్దలు, ప్రేమల పెద్ద బ్రహ్మయ్య, పి.ప్రకాశం, తగరం కోటయ్య, కావూరి యోహాను, ప్రేమల చిన్న బ్రహ్మయ్య, క్రిస్టియన్‌పాలెం వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపిలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం గ్రామసభ

**కొండపి, ప్రభాతవార్త**

కొండ పంచాయతీలో 2024 25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై శనివారం సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం సోమవారం నుండి శుక్రవారం వరకు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు తనిఖీల్లో గుర్తించిన అంశాలపై కొండపి పంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించి ఆయా అంశాలను వెల్లడించారు పంచాయతీలో 97 లక్షల విలువ గల 51 పనులు జరగగా రికార్డుల నమోదులో దోషాలు తప్ప ఏ విధమైన తేడాలు లేనట్టుగా వెల్లడించారు గత ప్రభుత్వంలో జరిగిన పనుల్లో 65 వేల రూపాయలు విలువ గల పని చేయకుండానే బిల్లు పని డబ్బులు తీసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించి అధికారులకు తనిఖీ రిపోర్ట్ ను అందించారు రిపోర్ట్ ను మండల ప్రజావేదిక సమావేశంలో జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకో తీసుకోనున్నట్లు గ్రామ సభకు హాజరైన అధికారులు తెలిపారు ఈ ఈ సభకు కొండపి ఎంపీడీవో రామాంజనేయులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కోనమనేని వాసంతి పంచాయతీ సెక్రెటరీ గ్రామ ప్రజలు హాజరయ్యారు

## సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించాలి





**చీమకుర్తి, ప్రభాతవార్త**

మన సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ పండుగల నిర్వహణ చేపడుతున్నట్లు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు. భాష్యం స్కూల్ రచ్చుమిట్ట సెంటర్లో సంక్రాంతి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఇందులో భాగముగా తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు మరియు ఆటల పోటీలు నిర్వహించి గెలిచినటువంటి తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. తదుపరి బాలలకు భోగి పండ్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించడం జరిగినది. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ మరియు హెచ్ఎం ప్రకాశం జోనల్ ఇంచార్జ్ అయినటువంటి శ్రీకృష్ణ గణేష్ పండగలు వాటి యొక్క ప్రాముఖ్యత మన యొక్క సాంస్కృతి సాంప్రదాయాల పట్ల పిల్లలకి అవగాహన కల్పించారు. ఇలాంటి వేడుకలు జరపడం వల్ల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మన యొక్క సంప్రదాయం పద్ధతుల గురించి మరింత తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పి ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఇంత ఘనవిజయం చేసిన ఉపాధ్యాయ ఉపాధ్యాయ తరబృందం మరియు తల్లిదండ్రులకి మేనేజ్మెంట్ తరఫున ప్రిన్సిపల్ హెచ్ఎం అండ్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకృష్ణ గణేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డును పరిశీలించిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త చింతలపూడి



**జె. పంగులూరు, జనవరి 10, ప్రభాతవార్త**

సంక్రాంతి హామీ గుంతల గాయాలు కార్యక్రమంలో భాగంగా మండల లోని కొండమంజులూరు నుండి కల్లంవారి పాలెం వరకు గల రోడ్డును అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గం ప్రజల సమస్యలను ముఖ్యంగా అధ్వానంగా మారిన రహదారుల పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని వైఎస్ఆర్ సీపీ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. గుంతలమయమైన రోడ్లతో నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ప్రజల కష్టాలను ఎప్పుడు తీరుస్తారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పంగులూరు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ రావూరి. శ్రీనివాసరావు, కొండమంజులూరు నాయకులు బొప్పుడి రాజా, ముప్పనేని శ్రీనివాసరావు, తిరుపతయ్య,స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## వైభవంగా శ్రీగోదాదేవి తిరుప్పావై ప్రవచన కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు శ్రీగోదాదేవి తిరుప్పావై ప్రవచన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, తాతా ప్రసాద్, తాతా శ్రీనివాసులు, తాతా చెంచయ్య, శ్రీనారెడ్డి, కొండారెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్ దోపిడి..!

- సంక్రాంతి సాకుతో ప్రయాణికుల నుంచి లూటీ
- ఛార్జీలను మూడునాలుగు రెట్లు పెంచేశారు
- మాములుగా హైదరాబాద్-ఒంగోలుకు రూ.600నుంచి రూ.1000లు ప్రస్తుతం రూ.2వేలు నుంచి రూ.4వేలు
- పండుగ నాటికి మరింత పెరిగే అవకాశం
- పండుగ తరువాత ప్రయాణంలో అంతే
- బెంగుళూరు, చెన్నై, వైజాగ్ వెళ్లే వారికి కూడా అధిక ఛార్జీలే
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే ప్రధాన టార్గెట్
- చోద్యం చూస్తున్న రవాణా శాఖ అధికారులు



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లా నుంచి ఉపాధి కోసం ఎంతో మంది హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, వైజాగ్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, ఒరిస్సా నుంచి కూడా జిల్లాలోని గ్రానైట్, ఆక్వా రంగంలో కూలీలుగా పని చేసేందుకు ఎంతో మంది వచ్చి ఉన్నారు. మిగిలిన పండుగల సంగతి అలా ఉంచి పెద్దపండుగగా భావించే సంక్రాంతికి వారందరూ స్వగ్రామాలకు చేరుకుని తల్లిదండ్రులతో బంధుమిత్రులతో గడపాలని భావిస్తారు. ఈ అవకాశాన్ని ప్రతి సంవత్సరం కూడా ప్రైవేటు ట్రావెల్స్ సొమ్ము చేసుకుంటున్నాయి. ఈ ఏడాది కూడా యధావిధిగా ఛార్జీల దోపిడి ప్రారంభమైంది. పైగా అధికారికంగానే వారి వెబ్‌సైట్‌లలో అధిక ఛార్జీలనే చూపిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు ప్రైవేటు టావెల్స్ వద్ద నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతూ ఈ దోపిడి సంగతి తెలిసినా తెలియనట్లే మౌనంగా ఉంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే ఈ దోపిడి ప్రధాన టార్గెట్ కావడం గమనార్హం. ప్రకాశం జిల్లాకు చెందిన ఎంతో మంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా ఉన్న హైదరాబాద్‌లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని ఉన్నారు. వీరితో పాటు కర్నాటక రాజధాని అయిన బెంగుళూరు, తమిళనాడు రాజధాని చెన్నైలో, మహారాష్ట్ర రాజధాని ముంబాయి, పూనేలో ఎంతో మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు పలు కంపెనీల్లో జిల్లాకు చెందిన వారు పనిచేస్తున్నారు. వైజాగ్, ఒరిస్సా, శ్రీకాకుళం జిల్లా నుంచి గ్రానైట్, ఆక్వా రంగాల్లో పని చేసేందుకు అక్కడి నుంచి చీమకుర్తికి, సముద్రతీర ప్రాంతం అయిన టంగుటూరు, చిన్నగంజాం, కొత్తపట్నం, సింగరాయకొండ తదితర ప్రాంతాల్లో కూడా ఆక్వా రంగంలో పని చేసేందుకు వచ్చారు. సాధారణంగా ఏ పండుగగా వచ్చిన రాకపోయిన మకర సంక్రాంతి పర్వదినానికి మాత్రం అందరూ కుటుంబ సమేతంగా జిల్లాలోని తమ స్వగ్రామాలకు చేరుకుని బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతుండడం ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడ ఉన్న వారి తల్లిదండ్రులను కూడా తమ బిడ్డలు మిగిలిన రోజులు రాకపోయిన పెద్దపండుగ అయిన సంక్రాంతికి మాత్రం తప్పనిసరిగా రమ్మని కోరడం ఇందుకు ప్రధాన కారణం. దీంతో వేలాదిగా ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు సంక్రాంతిని పురస్కరించుకుని దూర ప్రాంతాల నుంచి సొంతూర్లకు వచ్చే వారిపై ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీల మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, వైజాగ్ నుంచి ఒంగోలుకు రావడానికి నాలుగు రెట్ల మేర రేట్లు పెంచేశాయి. రెడ్‌బస్సు, ఆర్‌బీఎస్ వంటి వెబ్‌సైట్లలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాద్- ఒంగోలుకు రూ.3వేలు, సాధారణ రోజుల్లో రూ.1200 వసూళ్లు చేస్తుంది. అది కూడా అబిబస్సు, రెడ్‌బస్సు వంటి వెబ్‌సైట్‌లో సహజంగా డిస్కౌంట్స్ ఉంటాయి. కానీ ఈ పండుగ సీజన్‌లో అధిక ధరలు ఉంటున్నాయి. ఇక స్లీపర్ బస్సుల్లో ఛార్జీల మోత మోగుతుంది. సుమారు ఒంగోలు మార్గం గుండా 200 ట్రావెల్స్ బస్సులు నిత్యం వైజాగ్, బెంగుళూరు, చెన్నై వెళ్తుంటాయి. ట్రావెల్స్‌లో రూ.3వేలు నుంచి రూ.4వేల వరకు హైదరాబాద్‌కు డిమాండ్ చేస్తున్నారు. బెంగుళూరు- ఒంగోలుకు రూ.4వేలు వసూళ్లు చేస్తున్నారు. ఇది ప్రస్తుతం ఉన్న ధర కాగా ముున్ముందు మరింత పెరిగే అవకాశం ఉంది. కొన్ని ట్రావెల్స్ అయితే రూ.4,500 నుంచి రూ.5వేల వరకు వసూళ్లు చేస్తున్నారు. చెన్నై -ఒంగోలు ప్రైవేటు ట్రావెల్స్ మాత్రం రూ.2వేలు నుంచి రూ.3వేలు వసూళ్లు చేస్తున్నారు. పండుగ దగ్గరకు వచ్చే సరికి ఈ రేట్లు మరింత పెరుగుతాయని అంటుండడంతో పలువురు స్వగ్రామాలకు వెళ్ళడమే మానుకునే పరిస్థితి కనపడుతుంది. ఛార్జీల రూపంలోనే ఒక కుటుంబం మీద రూ.20వేలు నుంచి రూ.30వేలు వరకు భారం పడే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలో కోస్తా ప్రాంతానికి చెందిన వారు అధికంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. వీరంతా సంక్రాంతికి సొంతూర్లకు వెళ్తుంటారు. వారి నుంచి ఎలాగైనా డబ్బులు దండుకునేందుకు ప్రైవేటు ట్రావెల్స్ టికెట్ ధరలను పెంచేశాయి. ఇప్పటికే రైళ్లల్లో రిజర్వేషన్లు పూర్తయి శాంతాడంత వెయిటింగ్ లిస్టులు ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల్లోనూ రిజర్వేషన్ పూర్తయింది. దీంతో తప్పక సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంతా ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు జిల్లాకు వచ్చే బస్సుల్లో రేట్లు అధికంగా ఉన్నాయి. అలాగే పండుగ ముగిసిన తరువాత జిల్లా నుంచి తిరిగి ఆయ నగరాలకు వెళ్లే ప్రయాణికులపై ఈ భారాన్ని మరలా మోపేందుకు ట్రావెల్స్ యాజమాన్యాలు సిద్ధమవుతుండడం గమనార్హం. పండుగ రద్దీని సొమ్ము చేసుకునేందుకు ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు అడ్డగోలుగా రేట్లు పెంచుతుంటే బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన రవాణా అధికారులు మాత్రం నిద్ర మత్తులో జోగుతున్నారు. దీనికి కారణంగా నెలవారీ మామూళ్లే అని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కర్నూలు జిల్లాలో జిల్లాలో అగ్ని ప్రమాదం ఘటనలో 19 మంది ప్రాణాలు పోయాయి. అటువంటి సమయాల్లో రవాణా అధికారులు నాలుగు రోజులు తూతూ మంత్రంగా హడావుడి చేశారు తప్ప మరలా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఛార్జీల విషయంలో ఓపెన్‌గానే వెబ్‌సైట్‌లో పెట్టి ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నా కూడా రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం, ఆ శాఖకు ప్రైవేటు ట్రావెల్స్ నుంచి అందుతున్న భారీ ప్రయోజనాలే ప్రధాన కారణం అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి కొంతమేరైన ఛార్జీలు తగ్గించగలిగితే దూరంలో ఉన్న ప్రకాశం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### కోడిపందాలు, జూదాలు వంటి

# అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు

- పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు, ప్రభాతవార్త**

కోడిపందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదని, పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. శనివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, అలాగే పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు, గుండాట నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించాన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కోడి పందాలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందేలు, పేకాట స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. పోలీసు అధికారులు, గ్రామ పెద్దలతో సమావేశాలు న్విహించి కోడి పందేలు, ఇతర జూదాలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. అలాగే కోడి పందాలకు ఉపయోగించే కత్తులను తయారు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారు, పందాలు నిర్వహించేందుకు స్థలాలు కేటాయించే వారిని గ్రామ స్థాయిలో గుర్తించి, మంచి ప్రవర్తన కొరకు వారిని కూడా బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండుగ రోజులలో కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ



మాట్లాడుతూ సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి పండుగను జరుపుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధమైన కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీల్లు ప్రజల్లో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సప్ నంబర్ 9121102266కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# పాసుపుస్తకాల పంపిణీ చేసిన జె.సి ఆర్ గోపాలకృష్ణ



**జె. పంగులూరు జనవరి 10 ప్రభాతవార్త**

మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రాజముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తుందని జాయింట్ కలెక్టర్ ఆర్ . గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని చందలూరులో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ గ్రామాన్ని సందర్శించి, రెవెన్యూ సంబంధిత అంశాలపై గ్రామస్తులతో మాట్లాడి పాస్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పంపిణీ జరుగుతుందన్నారు. ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలు ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో లబ్ది చేకూరుతుందని, భావితరాల రైతుల వారసులకు సైతం ఏ విధమైన సమస్యలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పాస్ పుస్తకాలను అందజేశారన్నారు. చందలూరు లో మొత్తం 2542 పాస్ పుస్తకాలు ఉన్నట్టు 801 పెండింగ్ ఉన్నట్లు తాసిల్దార్ పి. సింగరా తెలిపారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు తక్షమే పరిష్కారం చేయాలని తాసిల్దార్ సింగారావు విఆర్ఓ బుల్లయ్య కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.వై ఎంపీడీవో సుమంత్, డిటి రాజన్, వీఆర్వో పావని, చింపిదయ్య, ఆర్.ఐ శ్వేత, నాయకులు మురుకొండ సుబ్బారావు, పెండ్యాల నారయ్య, పెంట్యాల దశరథ, రామలింగ స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## చీమకుర్తి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు





**చీమకుర్తి, జనవరి 10, ప్రభాతవార్త**

చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్ వి ఎస్ కుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు సరదా ఆటల పోటీలు నిర్వహించడం. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటుగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రమేష్ మరియు ప్రముఖ వైద్యులు జవహర్ హాజరై విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## అమెరికాలో అదృశ్యమైన కారసాని హరికృష్ణ రెడ్డి ఆచూకీ ఎక్కడ?

- ఏకైక కుమారుడి గల్లంతు
- ప్రకాశం జిల్లా, సంతమాగులూరులో తీరని ఆవేదన



**అద్దంకి, జనవరి 10, ప్రభాతవార్త :**

విదేశాల్లో ఉన్నత చదువులు పూర్తి చేసి, జీవితంలో స్థిరపడాలన్న ఆశలతో అమెరికా వెళ్లిన ఓ తెలుగు యువకుడు అదృశ్యమవడం యావత్ తెలుగు సమాజాన్ని కలచివేస్తోంది. ప్రకాశం జిల్లా, సంతమాగులూరు మండలం, సంతమాగులూరు గ్రామానికి చెందిన కారసాని హరికృష్ణ రెడ్డి (24) అమెరికాలో మిస్టరీగా గల్లంతయ్యాడు. కారసాని లక్ష్మారెడ్డి-పద్మ దంపతులకు హరికృష్ణ రెడ్డి పెద్దవాడిగా ఏకైక కుమారుడు కాగా, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఆశాకిరణంగా ఉన్న కుమారుడి అదృశ్యం తల్లిదండ్రులను తీరని వేదనకు గురిచేస్తోంది. టెక్సాస్ రాష్ట్రం హ్యూస్టన్‌లో మాస్టర్స్ చదువు పూర్తి చేసిన హరికృష్ణ రెడ్డి, అక్కడే ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నాలు చేస్తూ ఉన్నాడు. గత నెల 22న హ్యూస్టన్ నుంచి అలబామా రాష్ట్రంలోని డెనాలీ ప్రాంతానికి విహారయాత్రకు వెళ్లిన అతడు, డిసెంబర్ 30 తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా కనిపించకుండా పోయాడు. అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, అమెరికాలోని తెలుగు సంఘాలు, స్నేహితులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు హరికృష్ణ రెడ్డి ఆచూకీపై స్పష్టమైన సమాచారం లభించకపోవడం మరింత కలవరపెడుతోంది. వేల మైళ్ళ దూరంలో ఉన్న ఏకైక కుమారుడి కోసం తల్లిదండ్రులు కంటతడి పెట్టుకుంటూ ఎదురు చూస్తున్నారు. హరికృష్ణ రెడ్డి గురించి ఏ చిన్న సమాచారం లభించినా వెంటనే తెలియజేయాలని కుటుంబ సభ్యులు, బంధువులు వేడుకుంటున్నారు.

## ట్రై సైకిల్ బహుకరణ

**కొత్తపట్నం, జనవరి 10 ప్రభావతవార్త**

కొత్తపట్నం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన సురేష్ కుమార్ అనే వికలాంగుడి ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిల్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ ట్రై సైకిల్ స్పాన్సర్ కి సహకరించిన స్పాన్సర్లకి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుదర్శన్ సుదర్శి శరత్ ధన్యవాదాలు తెలియజేశారు.



6_6.qxd 1/11/2026 12:10 AM Page 1



## కబడ్డీ పోటీల నిర్వహణ గర్వకారణం - ఏఈ మాధవరెడ్డి



**బల్లికురవ, జనవరి 10, ప్రభాతవార్త**
భారతదేశ సంస్కృతిలో భాగమైన కబడ్డీ పోటీలను నిర్వహించటం గ్రామ సీమలకు గర్వకారణమని పంచాయతీ రాజ్ ఏఈ మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని కొప్పెరపాడు గ్రామంలో ఫ్రెండ్స్ సర్కిల్ నాలుగో వార్షికోత్సవంలో భాగంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 20వ శతాబ్దంలో నియమాలు రూపొందించబడి, పోటీ క్రీడగా కబడ్డీ ఆవిర్భవించింది అన్నారు. నేటి పోటీ యుగంలోనూ గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు కబడ్డీ లీగ్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. కబడ్డీ పోటీలలో ముఖ్యంగా శక్తి వ్యూహం, వేగం, శ్వాస నియంత్రణలకు పరీక్ష లాంటిది అన్నారు. గ్రామీణ క్రీడల్లో యువకులు రాణిస్తే, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులను ఆయన అభినందించారు.

## అంజమ్మకు కరణం నివాళి



**బల్లికురవ, జనవరి 10, ప్రభాతవార్త**
కొండమంజులూరు గ్రామానికి చెందిన బొప్పూడి అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె దశదినకర్మశనివారం జరిగింది. ఈ కార్యక్రమా నికి చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బల రామకృష్ణమూర్తి హాజరై అంజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ జంపాని రవిబాబు, జ్యోతి హనుమంతరావు, స్థానిక నేతలు ఉన్నారు.

## ప్రారంభమైన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు



**మార్టూరు, జనవరి 10, ప్రభాతవార్త**
ఈనెల 9,10,11 మార్టూరులోని వివేకానంద నెక్స్ట్‌జెన్ ఇంగ్లీష్ స్కూల్ నందు రాష్ట్ర స్థాయి అండరన-19 బాల బాలికల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రం నుండి 13 జిల్లాలు పాల్గొనగా ప్రారంభ కార్యక్రమానికి జై సూర్య సోలార్ ఎనర్జీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ జరుగుల లక్ష్మీనారాయణ ఓంకార్ మినరల్స్ మేనేజింగ్ డైరక్టర్ పొత్తూరి శివరావు మార్టూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మాదాల సాంబశివరావు వీరి ముగ్గురు క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని తెలియజేశారు. గెలుపు ఓటమిలు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేజే జోసెఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి ఎం.కిషోర్ బాబు, రాష్ట్ర టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎన్.రత్న కుమార్, డైరక్టర్ పూల ప్రసాద్, బాపట్ల జిల్లా సెక్రటరీ పిల్లి సురేంద్ర పాల్గొన్నారు.

### లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో కార్మికులకు అల్పాహారం ప్యాకెట్లు అందజేత




**దర్శి, జనవరి 10, ప్రభాతవార్త**
లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో హంగర్ సర్వీస్ వీక్‌లో భాగంగా జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు తొమ్మిది రోజులు వివిధ రకల సేవా కార్యక్రమాలను జిల్లా గ్యాట్ మార్కెటింగ్ చైర్ పర్సన్ కల్లూరి విద్యా సాగర్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రతి రోజు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 8వ రోజు దర్శి మున్సిపాలిటీ లో పని చేస్తున్నటువంటి 90 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అల్పాహారం ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ అల్పాహార కార్యక్రమానికి సహకరించిన దాత లాయర్ గువ్వల శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమానికి స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ తమ్మవరపు ఫణిబాబు, సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా, క్లబ్ ట్రెజరర్ గుడిపాటి అశోక్, క్లబ్ సభ్యులు ఎస్‌విర్ స్కూల్ కరస్పాండెంట్ చింతా తిరుపతిరెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, గుడిపల్లి శ్రీధర్‌రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 12న కంభంలో ప్రజాదర్బార్

**కంభం, జనవరి 10, ప్రభాతవార్త**
కంభం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఈనెల 12వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించబడునని ఎంపీడీవో వీరభద్రాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా దర్బార్‌కు కంభం మండలంలోని కంభం, కందులాపురం, జంగం గుంట్ల, ఎల్.కోట, ఔరంగాబాద్ మరియు రావిపాడు గ్రామాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

### రూ.2కోట్ల వ్యయంతో త్రిపురాంతకం నుండి దేవాలయాల వరకు రోడ్డు నిర్మాణం



**త్రిపురాంతకం, జనవరి 10,ప్రభాతావార్త**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు కృషితో త్రిపురాంతకం నుండి శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయాలకు వెళ్లే రహదారిని రెండు కోట్ల రూపాయలతో నూతనంగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. త్రిపురాంతకం నుండి ఎర్రగొండపాలెం వెళ్లేందుకు ఉన్న సింగల్ రోడ్డును డబుల్ రోడ్డు గా మంజూరు చేసినప్పటికీ నిర్మాణం చేపట్టనందున ఈ రహదారిలో నిత్యం తిరిగే ప్రభుత్వ వాహనాలు విధిగా నడుపుతున్నారు ప్రైవేటు వాహనాలు మోటార్ సైకిల్ పై వెళ్లేవాళ్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. ఈ తరుణంలో మహాశివరాత్రి తిరుణాల మహోత్సవానికి ముందే తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చొరవతో ఈ రహదారిని రెండు కోట్ల రూపాయలతో పటిష్టంగా నిర్మాణం చేపట్టారు. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారి షబ్బీర్ మాట్లాడుతూ త్రిపురాంతకం నుండి దేవాలయాల వరకు ఈ రెండు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు, అక్కడినుండి ఎర్రగొండపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణము అక్కడక్కడ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని, పటిష్టంగా నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్మాణం చేపడుతున్నామని ఏఈ షబ్బీర్ అన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్
### మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా గోపాలుని లక్ష్మీ రమేష్‌బాబు



**మార్కాపురం, జనవరి 10, ప్రభాతవార్త**
రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షునిగా తెలుగు ఉపాధ్యాయుడు గోపాలుని రమేష్‌ను నియమించారు. ఈ మేరకు సంబంధిత సంఘం/సంస్థ ప్రకటించింది. విద్యారంగంలో అనుభవం కలిగిన రమేష్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని ఉపాధ్యాయ వర్గాలు అభిప్రాయపడ్డాయి. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గోపాలుని రమేష్ మాట్లాడుతూ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమిష్టిగా పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఉపాధ్యాయ లోక ప్రాతఃస్మరణీయుడు మార్పు బాలకృష్ణమ్మ




**దర్శి, జనవరి 10, ప్రభాతవార్త**
స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 దర్శి మండల శాఖ ఆధ్వర్యంలో మార్పు బాలకృష్ణమ్మ సంస్మరణ సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర కార్యదర్శి కేవీజీ కీర్తి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు అజన్మాంతం స్మరించదగ్గ గొప్ప ఉపాధ్యాయ ఉద్యమ నేత ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ సాధించిపెట్టిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి.విక్రమ నాగార్జున, కాటిపల్లి వెంకటేశ్వర్లు, ఏ.గురు లింగం, సీనియర్ కార్యకర్తలు వై.శ్రీశైలం, కే.రవీంద్రరావు, కే.వెంకటేశ్వరావు, వి.పేరుసాహెబ్, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కోడిపందాలు, జూదాలకు తావు లేదు

- సంక్రాంతి వేళ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- కోడిపందాల స్థావరాలపై డ్రోన్లతో నిఘా, బైండోవర్ చర్యలు
- జూద క్రీడలు వద్దు - సంప్రదాయ క్రీడలే ముద్దు
- జిల్లా ఇంచార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



**మార్కాపురం జిల్లా, జనవరి 10,ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో కోడిపందాలు, జూదాలు, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలను ఏమాత్రం సహించేది లేదని మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు. ఈ తరహా కార్యకలాపాల్లో పాల్గొన్నా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, జూద క్రీడలను పక్కనపెట్టి సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. సంప్రదాయ క్రీడలు ప్రజల్లో సహృద్భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. కోడి పందేల నియంత్రణకు ముందస్తు చర్యలుగా పేకాట, కోడిపందేలు జరిగే ప్రాంతాలను గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి జూదాలు జరగకుండా చూడాలని సూచించారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వారిని బైండోవర్ చేయాలని, కోడి పందాలకు ఉపయోగించే కత్తులు తయారు చేసే వారు, సరఫరా చేసే వారు, స్థలాలు కేటాయించే వారిని గ్రామస్థాయిలో గుర్తించి వారినీ బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండుగ రోజులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం లేదా ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112కు లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

### నూతన మార్కాపురం జిల్లాలో తొలి గణతంత్ర వేడుకలు చరిత్రలో నిలవాలి

- పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించాలి
- జిల్లా విశిష్టతలు, ప్రభుత్వ పథకాలతో శకటాలు, స్టాల్స్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రాజాబాబు



**మార్కాపురం, జనవరి 10, ప్రభాతవార్త**
నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూనే దేశభక్తిని పెంపొందించేలా గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణం లో అట్టహాసంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. నూతన జిల్లాలో నిర్వహించే తొలి గణతంత్ర వేడుకలు చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడే వేడుకలు నిర్వహించాలనినిర్ణయించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిందని తెలిపారు. జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టు, జలజీవన్ మిషన్ తాగునీటి వ్యవస్థ, అడవుల విశిష్టత, ఉద్యానరంగ ప్రాధాన్యతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ఆర్టిజిఎస్, వాట్సప్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లీన్ యాప్, రెవెన్యూ క్లినిక్స్ వంటి అంశాలను ప్రతిబింబించే శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించడంతోపాటు ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, వారికి అవసరమైన కుర్చీలు, త్రాగునీరు,స్నాక్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దేశభక్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ నుంచి విద్యార్థులు, మహిళలు, వర్తకులు తదితర వర్గాల్లో అవగాహన కల్పించేలా చర్చా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని, ప్రభుత్వ భవనాలు మరియు మార్కాపురం పట్టణాన్ని త్రివర్ణ విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. వేడుకల సందర్భంగా వైద్య, అగ్నిమాపక, పోలీసు శాఖలు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం 26వ తేదీ సాయంత్రం 5 గంటలకు సబ్ కలెక్టర్ నివాసంలోఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో బి. చిన్న ఓబులేసు, ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

- విద్యార్థులు విద్యతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని కూడా అలవర్చుకోవాలి
- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**మార్కాపురం, జనవరి 10,ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని వాసవి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. సంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అంబరాన్ని అంటినట్లుగా సాగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కె రంగయ్య అధ్యక్షత వహించగా, ఏఓ రంజిత్, ఇంచార్జ్ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, డీఎస్పి యు నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి మాజీ ఎక్స్‌ఆఫీషియో సభ్యులు (ఎంఆర్‌కె మున్సిపాలిటీ) జి వనజాక్షి , పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి ఎన్. లావణ్య, ఐడియల్ కాలేజ్ ప్రిన్సిపాల్ యక్కలిరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. రంగయ్య మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడమే సంక్రాంతి. ఇది తెలుగు ప్రజలు అత్యంత విశిష్టంగా జరుపుకునే పండుగ. రైతులు పండించిన ధాన్యం ఇంటికి చేరే ఆనందంలో ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకునే పండుగే సంక్రాంతి" అని వివరించారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని కూడా అలవర్చుకోవాలని సూచిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ యు నాగరాజు కూడా విద్యార్థులు క్రమశిక్షణతో, విలువలతో ఎదగాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించింది. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలు, హరిదాసుల వేషధారణలో చేసిన ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

### అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామివారి కళ్యాణం



**రాచర్ల, జనవరి 10 ప్రభాతవార్త**
మండలంలోని జేపీ చెరువు సమీప అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారి మాస కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ పూజారులు అన్నవరం సత్యనారాయణాచార్యులు, భూతరాజు సాయి వంశీలు స్వామివారి కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రజలు స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. రెండవ శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నూతన సంవత్సరంలో మొదటి మాస కళ్యాణం మరియు ప్రత్యేక పూజల సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య ప్రత్యేక ఏర్పాట్లు చేశారు., పూజ కళ్యాణ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిద్ధం నరసింహులు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. రాచర్ల ఎస్ఐ పి.కోటేశ్వరరావు తమ సిబ్బందితో ఆలయ ప్రాంగణంలో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## తిరుప్పావై ప్రవచనాలు

- ఉపన్యాసకులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు





**ఒంగోలుకల్చరల్,జనవరి 10, ప్రభాతవార్త**
పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలను వినడం మోక్షదాయకమని ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలు గాంధీ రోడ్డులోని గీతా మందిరంలో గత 26 రోజులుగా నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచన కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు చేసిన తిరుప్పావై ప్రవచనాన్ని ఆయన విన్నారు. అనంతరం మందిరంలోని శ్రీ కృష్ణభగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుం శ్రీనివాసులు రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ,ఎంతో పురాతనమైన గీతామందిరంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించడం ఎంతో విశేషమన్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్న పొన్నూరు వెంకటశ్రీనివాసులును ఆయన అభినందించారు. తన సొంత బాణితో ప్రేక్షకులు మెచ్చే విధంగా ఆధ్యాత్మిక ఉపన్యాసకులను నిర్వహిస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులు మరో చాగంటి, మరో గరికిపాటి నరసింహారావులా ఆధ్యాత్మిక రంగంలో ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు.ప్రజలందరికీ గోదాదేవి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతామందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతప్రసాద్, బాపూజీ కాంప్లెక్స్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చెంచయ్యగుప్త, ఏల్చూరి అనంతలక్ష్మి, చల్లా నాగేశ్వరమ్మ, ఐ.మురళీకృష్ణ, మొవ్వ నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాసరావు, కల్లగుంట కృష్ణయ్య, ఎన్నూరి నాగేశ్వరరావు, యత్తపు కొండారెడ్డి, ఆదిమూలపు సుబ్బారావు, గీతా మందిరం భక్తబృందం కృష్ణ, సురేఖ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### తాళ్లూరు వాసికి ఉత్తమ పోలీస్ సేవా పథకం సాధించిన తాళ్లూరు వాసి కోట వెంకట సుబ్బారెడ్డి అభినందనలు తెలిపిన తోటి అధికారులు, బంధు మిత్రులు



**తాళ్లూరు, జనవరి10,ప్రభాతవార్త**
గ్రామానికి చెందిన కోట వెంకట సుబ్బారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పోలీస్ శాఖలో బడ్జెట్ సెక్షన్ లో సమర్థవంతంగా సేవలు అందించిన కోట వెంకట సుబ్బారెడ్డికి తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ పోలీస్‌సేవా పథకం అందించింది. పోలీస్‌శాఖలోని బడ్జెట్ సెక్షన్లో సమర్థవంతంగా సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా పోలీస్ బెటాలియన్‌లో, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సేవా పథకాన్ని అందిస్తున్నారు. 2026లో సేవా పథకాలను ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీఓ నంబర్ 144ను విడుదల చేశారు. అందులో బాగంగా హైదరాబాద్ టీజీపీఎస్ బెటాలియన్లో గత ఏడు సంవత్సరాలుగా సేవలు అందించిన సుబ్బా రెడ్డి హెచ్ సీ23, ఫస్ట్ బెటాలియన్, యూసఫ్ గూడ ను ఈ అవార్డు వరించింది. సుబ్బా రెడ్డి తండ్రి కోట నారాయణరెడ్డి ఏపీఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా పనిచేస్తూ జిల్లా స్థాయిలో ఉత్తమ డ్రైవర్‌గా గుర్తింపు పొందారు. ఆయన కుమారుడు సుబ్బా రెడ్డి కూడ పోలీస్ డిపార్ట్ మెంట్‌లో గుర్తింపు పొందటం పట్ల ఈప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తమ సేవా అవార్డు పొందిన సుబ్బా రెడ్డికి పలువురు అధికారులు తోటి ఉద్యోగులు, బంధు మిత్రులు అభినందించారు.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా



**తాళ్లూరు, జనవరి 10, ప్రభాతవార్త**
పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని దర్శి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. మండలం లోని తురకపాలెం కు చెందిన కుమ్మిత శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లో ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. విషయాన్ని లలిత్ సాగర్ దృష్టికి తీసుకొచ్చారు ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. రూ. 5లక్షలు ఎల్ ఓ సీ మంజూరు ఆయన పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు దర్శి కార్యాలయంలో ఎల్ ఓ సీ చెక్కును అందించారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు కుమ్మిత సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



**తాళ్లూరు, జనవరి 10,ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది క్రీడాకారులకు జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఆదాంషరీఫ్ (బుజ్జి) సొంత నిధులతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వైఎస్సార్ కే ప్రసాద్,వైఎస్సార్ సీపీ నాయకులు గుజ్జుల యోగిరెడ్డి, షేక్ మస్తాన్ వలి, మహ్మద్ రఫీ, ఎలీషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశం



**మార్కాపురం, జనవరి 10,ప్రభాతవార్త**
కలెక్టరేట్ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ, మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశీలించి, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అంతర్గత రహదారులు, గ్రీనరీ అభివృద్ధి, మీకోసం హాల్ నిర్మాణం ఎలా ఉండాలనే అంశాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టనున్న ఇతర నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాటికి పనుల్లో స్పష్టమైన పురోగతి కనిపించాల్సిందిగా ఆదేశిస్తూ,ఈ దిశగా తక్షణ చర్యలుతీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) బి చిన్న ఓబులేసు, ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి తదితర అధికారులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

- భూపతిపల్లిలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**మార్కాపురం,జనవరి 10, ప్రభాతవార్త**
రైతును రాజు చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మార్కాపురం మండలంలోని భూపతిపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రజలను నిలువునా మోసం చేశారని విమర్శించారు. త్వరలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల కళ్లలో ఆనందం చూడబోతున్నామని భరోసా ఇచ్చారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవేను ఈ ప్రాంతానికి దూరం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టిన చరిత్ర వైసీపీ పార్టీదేనని ఆరోపించారు. రైతులు పండించిన మిర్చిని నేరుగా అమ్మకానికి పెట్టకుండా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మిషన్ల ద్వారా మిర్చిని మిర్చి పొడిగా తయారు చేసి విక్రయిస్తే అధిక లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గ్రామంలోపాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

7_7.qxd 1/11/2026 12:14 AM Page 1



# టీడీపీకిలోకి భారీ చేరికలు




**చీరాల, జనవరి 10, ప్రభాతవార్త**
చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. చీరాల మండలం గవినివారిపాలెం గ్రామానికి చెందిన ఏలిక బాలకృష్ణ వరదరాజులు అనే సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ ఆధ్వర్యంలో గవినివారిపాలెంకు చెందిన యువతతో పాటు ఇతర గ్రామాలకు చెందిన గ్రామస్తులు సుమారు 800 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల ఆకర్షితులైన యువత టీడీపీ పార్టీలోకి చేరడం చాలా సంతోషమని, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు.

## నేడు లింగసముద్రంలో రెవెన్యూ గ్రామ సభ

**లింగసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**
లింగసముద్రం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలో రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలకు నేడు ఉదయం 10గంటలకు తహసీల్దార్ ఎం.హనుమాయమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ జరుగుతుందని, కాబట్టి గ్రామ రైతులు ప్రజలు విరివిగా పాల్గొని రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామ రికార్డులు చేర్పులు, మార్పులు సవరణ సరిచేయించుకోవాలి, పేరు కరెక్షన్, ఆధార్ కరెక్షన్, ఫోన్ నెంబర్, జాయింట్ ఎల్పిఎంలు, విస్తీర్ణం తేడాలు,మీ రికార్డు పరిశీలించి సరిచేయగలరని, అభ్యంతరాలు ఉంటే అర్జీ మూలకంగా గ్రామ సభలో తెలియపరచవచ్చని తహసీల్దార్ ఎం.హనుమాయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రికెట్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలి



**రాచర్ల, జనవరి 10, ప్రభాతవార్త**
పండుగ సందర్భంగా నిర్వహించే క్రికెట్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక సర్పంచ్ పల్నాటి లతీఫ్ అన్నారు. సంక్రాంతి మరియు రిపబ్లిక్ డే సందర్భంగా అనుముల వీడు గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. క్రీడాకారులు సోదర భావంతో పోటీల్లో పాల్గొనాలని, గెలిచిన జట్టు ఓడిన చెట్టును అభినందించాలని అప్పుడే క్రీడలకు క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందన్నారు. నిర్వాహకులు సమస్యలు లేకుండా సమన్వయంతో పోటీలు జరిగేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న ఎనికపాడులో ఎన్నారై తారా శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ముగ్గుల పోటీలు

**సంతనూతలపాడు, జనవరి 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎనికపాడు హైస్కూల్ గ్రౌండ్‌లో ఈనెల 13న మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నారై తారా శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ట్రస్టు ఫౌండర్ విక్రమ్ తారా బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి కింద డబల్ డోర్ ఫ్రీజు, ద్వితీయ బహుమతి కింద వాషింగ్ మిషన్, తృతీయ బహుమతి కింద గ్రైండర్‌లను పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. రంగుల కిట్టును తెచ్చుకోవాలన్నారు. ఒక్కొక్కరికి 50 నిమిషాలు మాత్రమే కాల వ్యవధి కలదన్నారు. అదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఎన్నారై తారాబాయి తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనదలచిన వారు ఈనెల 11వ తేదీ సాయంత్రం లోపు తమ పేర్లను దిగువ నెంబర్లు వారికి తెలియజేయాలన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్లు 7702055304 విక్రమ్ కృష్ణకుమారి, 9550872111 ఏవీఎస్, 9014415467 మద్దినేని హరికృష్ణలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎంట్రీ ఫీజు ఉచితమన్నారు. జిల్లా స్థాయిలో మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని ఎన్నారై తారాబాయి పేర్కొన్నారు.

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**- ఎస్సై షేక్ రజియా సుల్తానా బేగం**




**నాగులుప్పలపాడు, జనవరి 10, ప్రభాతవార్త**
మండలంలోని గ్రామ ప్రజలకు రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించే భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు స్టేషన్ ఎస్సై రజియా సుల్తానా తెలిపారు. జిల్లా పోలీసు శాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రజలంతా పండుగలను ఆహ్లాదకరమైన వాతావరణంతో జరుపుకోవాలని కోడి పందాలు జూదాలు గుండాటలు లాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాటలు, కోడి పందాలు నిర్వహణకు సహకరించిన వ్యక్తులపైన సైతం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. దూర ప్రాంతాలు, సెలవులకు సొంత ఊర్లు ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ట్రాఫిక్ నిబంధన పాటిస్తూ సురక్షితంగా వెళ్లాలని కోరారు. మద్యపానాలు సేవించి వాహనాలు ఇష్టానుసారంగా నడిపితే కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. విద్వేషపూరితమైన కార్యక్రమాలు, బహిరంగ మద్యపానాలు, గొడవలు లాంటి అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. మండలంలోని అన్ని ప్రాంతాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉన్నట్లు వెల్లడించారు.

# పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు



**లింగసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**
లింగసముద్రం మండల పరిధిలోని జంపాలవారి పాలెం గ్రామంలో ఇళ్ల దగ్గర సిబ్బందితో దాడులు నిర్వహించి పేకాట నిర్వహిస్తున్న నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. నిందితుల వద్ద రూ.35,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట లాంటి జూదాలు, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా పేకాట ఆడిన లేదా ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో అంబరాన్నింటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

**లింగసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**
లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పి.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అందరూ ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పీహెచ్‌సీ సిట్టింగ్ స్టాఫ్ ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, కప్ అండ్ బెలూన్, రంగవల్లి, ముగ్గులు వంటి ఆటల పోటీలు నిర్వహించబడ్డాయి. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం మొత్తం సీహెచ్‌ఓ జి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.



## నాగార్జున పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




**కందుకూరు జనవరి 10 ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలును ఘనంగా నిర్వహించారు. హరిదాసు, భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి వేషధారణ,కోలాటం,రంగు రంగుల ముగ్గులు, భోగి మంటలు,పతంగుల ఎగరవేయడం తదితర ఈవెంట్స్ నిర్వహించారు.దీంతో పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. బాలబాలికలపై భోగిపళ్ల పోసి యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆశీర్వదించి సంకురాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ వి.పాలినిరెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రమకు ప్రతిఫలంగా, చేతికి వచ్చిన ధాన్యానికి కృతజ్ఞతగా తెలుగు ప్రజలందరూ జరుపుకునే పండుగే సంక్రాంతి అని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ భోగి మంటలో పాతవి వేసి కొత్తదనాన్ని ఆహ్వానించాలని తెలిపారు.సాంప్రదాయాలు, సంబరాలతో జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శుభాలను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం వి.మర్రెడ్డి,కరణం శ్రీనివాసరావు విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వృద్ధులకు సంక్రాంతి వస్త్రాలు పంపిణీ



**కందుకూరు జనవరి 10 ప్రభాతవార్త**
శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు అన్నారు.శనివారం ఈ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు వృద్ధులకు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీచేశారు. కేశవరావు మాట్లాడుతూ సొసైటీ నిరంతరం పేదలకురకరకాల సేవలను అందిస్తుండడం ప్రశంసనీయ మన్నారు.ఇందులో బాగంగా సంక్రాంతి పర్వదినం దృష్ట్యా పేదలుకు నూతన వస్త్రములు బహుకరణతో వారి కళ్లలో ఆనందం చూడాలనుకోవడంఈ సొసైటీ నిర్వహకుల దార్మికతకు నిదర్శనమని కేశవరావు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ డా॥రవ్వా శ్రీనివాసులు ఈ.సి.మెంబర్. కోటవెంకటేశ్వర్లు,మోదడుగు శ్రీనివాసరావు,గుర్రం రోహిత్‌లు పాల్గొన్నారు.

# అధిక ధరలు వసూలు చేస్తే చట్టపరచర్యలు

**- జనవరి 18 వరకు ప్రైవేటు బస్‌లపై నిఘా - ఆర్టీవో టివి నాగలక్ష్మి**



**కందుకూరు జనవరి 10 ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ దృష్ట్యా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే చట్టపరచర్యలు ఉంటాయని కందుకూరు రవాణాశాఖాధికారిణి టి.వి.నాగలక్ష్మి ప్రైవేటు బస్ యాజమాన్యానికి తెలిపారు.సుదూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుండడం వలన పలువురు ప్రైవేట్ బస్సు యజమానులు అధిక ధరలకు టికెట్స్ అమ్ముతున్నట్లు ఆరోపణలున్నాయన్నారు.ఈ నేపద్యంలో రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ప్రయాణికులు సంక్షేమం దృష్ట్యా సదరు బస్సుల యజమానులతో చర్చించినట్లు ఆమె తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించినట్లు నాగలక్ష్మి వివరించారు.ఆర్టీజీఎస్ మరియు అభిబస్, రెడ్‌బస్ వంటి యాప్‌ల ద్వారా ఆయా బస్‌ల టికెట్ ధరలను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.అధిక ధరలు వసూలు చేస్తే బస్ యజమానులపై కేసులు నమోదుచేయనున్నారు.ప్రతీ ప్రైవేట్ బస్సులోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 9281607001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై నిఘా నిమిత్తం స్పష్టమైన ఆదేశాలు రవాణా కమిషనర్ నుంచి విడుదులైనట్లు కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి వివరించారు.

# సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు

**- ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్**



**నాగులుప్పలపాడు, జనవరి 10, ప్రభాతవార్త**
సమాజాన్ని నడిపించడంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. శనివారం నాడు మద్దిరాలపాడు ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో జరిగిన ఏపీటీఎఫ్ జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థులను దిశ నిర్దేశ రూపొందించిన క్రమశిక్షణ దేశానికి రాష్ట్రానికి గ్రామానికి కుటుంబానికి ఎంతో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెప్పినట్లుగా ఉపాధ్యాయ వృత్తి కీలకమైందని అన్నారు. ఆధునిక ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తి సమాజం మార్గదర్శినిగా రూపొందిందన్నారు. నేటి పిల్లల భవిష్యత్తుతో పాటు సమాజ భవిష్యత్తులో స్పందించడంలో కూడా ఉపాధ్యాయులు కీలకమన్నారు. శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మద్దిరాలపాడు గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కీలకంగా ఎన్నో మహోన్నత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఉపాధ్యాయులు నేర్పించిన క్రమశిక్షణతోనే తమ ఎదుగుదల జరిగిందన్నారు. చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలు ప్రాథమిక విద్య ఉన్నత విద్య వ్యవస్థలో ఆ శాఖ మంత్రి నారా లోకేష్ సంస్కరణలు విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు మంజుల, జిల్లా నాయకులు గుమ్మడి సాయిబాబా, గ్రామ సర్పంచ్ తదితర నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ జాతీయ స్థాయి ఎడ్ల పందాలు మన సంస్కృతి, మన సంప్రదాయం

**- ఎడ్ల పందేలు కేవలం ఒక ఆట కాదు, ఇది మన సంస్కృతికి మన వ్యవసాయ జీవనానికి ప్రతీక**

**- ఈ పోటీలు మనకు ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపుతాయి, మన సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచుతాయి**

**- ఎమ్మెల్యే తాటిపర్తి**



**యర్రగొండపాలెం, జనవరి 10, ప్రభాతవార్త**
యర్రగొండపాలెంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా జాతీయ స్థాయిలో జరుపుతున్న ఎడ్ల పందేలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెం పట్టణం దాపు మిల్లంపల్లి ఇలాఖా లోని ఎడ్ల పందేలు జరిగే మైదానంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ రాజకీయాలకు తావు లేకుండాగా జాతీయ స్థాయిలో జరిగే ఎడ్ల పందేలపైనే ఆయన ప్రసంగం సాగింది. ఎడ్లపందేలకు తమిళనాడు, కర్ణాటకలతో పాటు తెలంగాణ నుంచి పోటీలలో పాల్గొనేందుకు చరవాణి ద్వారా సంప్రదిస్తున్నారని, అలాంటి వారందరికి రూటు మ్యాప్‌తో పాటు క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా పూర్తి సమాచారం అందిస్తున్నామని తెలిపారు. సమాజ అభివృద్దిలో సమాచార వ్యవస్థలో విలేకర్ల పాత్ర ప్రముఖమైందని, యర్రగొండపాలెంలో నా ప్రయాణ ప్రస్థానంలో విలేకర్ల సహకారం మరువలేనిదని కొనియాడారు. ఎడ్ల పందాలు మన సంస్కృతిలో భాగమని ఇవి రైతుల బలాన్ని, సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయని, ముఖ్యంగా సంక్రాంతి సంబరాల సమయంలో ప్రజలకు ఉత్సాహాన్ని నింపుతాయని ఈ పందాల నిర్వహణ, ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన, వాటి పౌరుషంతో సాగే ఈ ఎడ్లపందేలు యర్రగొండపాలెం పట్టణ ప్రాముఖ్యతను దిశదశలకు తెలిపే విధంగా చేయడమే నాఈ ప్రయత్నం అంటూ పేర్కొన్నారు. ఈ రోజు మనం మన యర్రగొండపాలెంలో మన సంప్రదాయ క్రీడలలో ఒకటైన ఎడ్ల పందాలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సందర్భం యర్రగొండపాలెం పేరు, అవిస్రూతం అయింది గనుక ఆ విషయం గురించి మాట్లాడుకోవడానికి ఇక్కడ విలేకర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సందేశం మీ ద్వారా ప్రపంచానికి చేరాలనేది నా ఆశ అంటూ మాట్లాడారు. ఈ సందర్భం వేరని ఇలాంటి ఓ మంచి సందర్భంలో రాజకీయ విమర్శలకు తావు ఇవ్వకూడని అసలు ఇలాంటి మంచి అద్భుత సందర్భాలను ప్రజలతో కలిసి ఆస్వాదించాలని, మంచి ప్రజలున్న ఈ యర్రగొండపాలెం ఊరు పేరును దిశ దశలకు చాటలనేదే నాఈ చిరుప్రయత్నం అంటూ ముగించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం వైసీపీ అధ్యక్షులు ఏకులా ముసాలారెడ్డి, జిల్లా నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, రాష్ట్ర వైసీపీ విభాగపు నాయకులు దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, సత్తిరెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## 14 నుంచి గొట్లగట్టులో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

**పొదిలి, జనవరి 10, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ వరణలో ఈనెల 14నుంచి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు ఎన్.వెంకటేశ్వర్లు, గుమ్మ శ్రీనివాసులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో బహుమతులు వరుసగా రూ.10వేలు, రూ.7వేలు, రూ.5వేలు, రూ.3వేలు చొప్పున ఉంటాయన్నారు. దాతల ద్వారా ఈ నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంట్రీ ఫీజు రూ.300లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9912312365, 8096476870లను సంప్రదించి జట్టు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## పాసు పుస్తకాల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి : ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న

**బల్లికురవ జనవరి 10,ప్రభాతవార్త**
రాజముద్రతో ప్రభుత్వం అందజేస్తున్న పాసు పుస్తకాలలో లోపాలకు తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా రైతులకు , అందజేయాలని ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న ఆదేశించారు . శనివారం మండలంలోని వైదన, ఎస్ఎల్ గుడిపాడు, కొప్పెరపాడు గొర్రెపాడు ,తదితర గ్రామాలలో 3000 మంది రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రత్యేకంగా పర్యవేక్షించారు. పుస్తకాలలో తలెత్తిన స్వల్ప లోపాలను సరిచేస్తూ, రెండవసారి జారీ చేసే పుస్తకాల్లో ఏ విధమైన లోపాలకు తావు లేకుండా పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రైతులు, భూ యజమానుల సమస్యల పరిష్కారంలో జవాబుదారీగా అధికారులు పనిచేయాలని వీఆర్వోలకు సూచించారు. ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. పాసు పుస్తకం అందుకున్న ప్రతి రైతు సంతృప్తివిగా ప్రభుత్వ విధానాలను మెచ్చుకునే రీతిలో అధికార యంత్రాంగం పనితీరు ఉండాలన్నారు. ఆమె వెంట తహసిల్దార్ రవి నాయక్, వీఆర్వోలు ,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు



**అద్దంకి జనవరి 10, ప్రభాతవార్త**
రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పర్యటన వివరాలను ఆయన క్యాంప్ కార్యాలయం వెల్లడించింది.ఉదయం 11:00గం!లకు ఒంగోలులోని పి.వి.ఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది వేడుకలు, శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఉన్నారు. !!సాయంత్రం 2:30 గం!లకు మేదరమెట్ల, సాయంత్రం 3:00 గం!లకు మధురానగర్ , !!సాయంత్రం 3:30 గం!లకు స్టేట్ బ్యాంక్ కాలనీ రోడ్ అద్దంకి టౌన్, జరిగే కార్యక్రమాలలో గొట్టిపాటి పాల్గొననున్నారు .

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ మస్తాన్



**పొన్నలూరు జనవరి 10 ,ప్రభాతవార్త**
పొన్నలూరు మండలం కె.అగ్రహారం గ్రామంలో కె.అగ్రహారం గ్రామ పంచాయతీ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ శనివారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని యువకులు ఆటలపోటీలు నిర్వహించుకోవడం అభినందనీయ మన్నారు.ఈ ఆటలు పోటీలలో పిల్లల వారి ప్రతిభను చూపించుకోవాలని కోరారు. అదేవిధంగా ఇలాంటి టోర్నమెంట్‌లు ముున్ముందు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షి చారు.

# పేదలకు దుప్పట్ల పంపిణీ

**- ఎస్ సి వీ కే వెల్ఫేర్ సొసైటీ సేవాభావం**



**మార్కాపురం, జనవరి 10,ప్రభాతవార్త**
శ్రీ కొప్పరపు వెంకట కృష్ణ నిలయం (రీడింగ్ రూమ్) వెల్ఫేర్‌సొసైటీ ఆధ్వర్యంలో చలికాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సొసైటీ సెక్రటరీ గుంటకసుబ్బారెడ్డి మాట్లాడుతూ,తమ సంస్థ నిరంతరం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగానే చలికాలంలో దుప్పట్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా దుప్పట్లు అందజేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ. బాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కమిటీ సభ్యులు ఆర్.కె.జీ. నరసింహం, యక్కలి రమేష్, పఠాన్ హుస్సేన్ ఖాన్, సయ్యద్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదిగలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

**- ఉసురుపాటి బ్రహ్మయ్య మాది**



**మార్కాపురం, జనవరి 10,ప్రభాతవార్త**
నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో అధికంగా ఉన్న మాదిగలకు విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పానుగంటి షాలేం రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో నియోజకవర్గ పునర్విభజన జరిగితే మాదిగలకు రెండు నియోజకవర్గాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల ఉద్యమంతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేసి మాదిగల్లో చైతన్యం నింపాలని కోరారు.అనంతరం జిల్లా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా మందాది పీటర్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెదరపల్లె జయరాజు మాదిగ, అధికార ప్రతినిధిగా దారివేముల రమేష్ మాదిగ, మహిళా అధ్యక్షురాలిగా గుర్రం రాణెమ్మలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో మలినేని సేవలు అభినందనీయం

**- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**



**సింగరాయకొండ,జనవరి 10,ప్రభాతవార్త**
విద్యారంగంలో మలినేని విద్యాసంస్థలు విశేష సేవలు అందిస్తున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రశంసించారు. మండలంలోని కనుమళ్ల పంచాయతీ పరిధిలో ఉన్న మలినేని సుశీలమ్మ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన స్కూల్ భవనం, విజయ విద్య గణపతి దేవాలయాన్నిఆయన శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, ప్రొఫెసర్ ప్రాసమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కళాశాల యాజమాన్యం మంత్రి స్వామికి మేళతాళాలతో ఘన స్వాగతం పలికింది. అనంతరం మంత్రి చేతుల మీదుగా స్కూల్ భవనం, విజయ విద్య గణపతి ఆలయాన్ని ప్రారంభించి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మలినేని విద్యాసంస్థల చైర్మన్ పెరుమాళ్ల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ, మలినేని విద్యాసంస్థలు గత 25 సంవత్సరాలుగా విద్యారంగంలో నిరంతర సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొచ్చాయని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఉమెన్స్ కళాశాల ఏర్పాటు చేయడం, పాలిటెక్నిక్, వెటర్నరీ వంటి సాంకేతిక కోర్సులతో పాటు సెంట్రల్ సిలబస్‌తో కూడిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఫలితం గురించి ఆలోచించకుండా నిరంతరం కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని సూచించారు.కళాశాల ప్రాంగణంలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయని చెప్పారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ప్రదర్శించిన కోలాటం, భరతనాట్య నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అన్నారు.ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.గ్రామీణ సంప్రదాయాలను ప్రతీకలైన భోగి, సంక్రాంతి,కనుమ పండుగలను విద్యార్థులతో వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ అన్నదాత ప్రాసమని మాట్లాడుతూ మర్చిపోతున్న తెలుగు సాంస్కృతిని తిరిగి గుర్తుచేయడం శుభ పరిణామమని అన్నారు.అనంతరం రావినూతల హృదయానాథ్ టిడిపి నాయకుడు పూర్ణచంద్రరావు, పి. మాధవ, కనుమల్ల సర్పంచ్ ఇందిరాలను చైర్మన్ పెరుమాళ్ళు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోపాలకృష్ణమూర్తి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి, మలినేని సింగయ్య, హెచ్ ఓడి వసుమతి, జ్యోతి, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ శ్రీపూగజెంధీ వంచట్టురం S/o లేట్ కె.పంచట్టురం, విల్లా నెంబర్ 217, విజన్ ఉర్జిత్, ఉస్మాన్‌నగర్ రోడ్, తెల్లాపూర్, తెలంగాణ PIN 502032, వారు ప్రకాశం జిల్లాలోని సొసైటీ నం. 49 ఆఫ్ 1988 అయిన దయానంద నిలయం సొసైటీఫర్ సోషల్ డెవలప్‌మెంట్ రిప్రజెంటేడ్ బై, శ్రీ గాలి అరుణ్‌రాజ్ S/o. G.A. జోసఫ్, ఇం.నం. 25-36-140 గొల్లపూడి స్ట్రీట్, సంతపేట, ఒంగోలు ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523001 నుండి వారికి చెందినటువంటి పైన పేర్కొనబడిన సొసైటీకి చెందిన ఎక. 11.52 సెంట్లు (పదకొండు ఎకరముల 52 సెంట్లు) సర్వే నం.లు 47/2 నందు ఎక. 2.52 యూనిట్‌లు, నం. 47/3లో ఎక. 4.12 యూనిట్‌లు, నం. 48 యందు ఎక. 4.88 యూనిట్‌లు గల ఆ భూమి కొనుగోలుకు నిర్ణయించినారు.
అందువలన ఇట్టి పైన పేర్కొన్న భూమిపై ఏ వ్యక్తి(లు) లేదా సంస్థ(లు) మిగతా సొసైటీ సభ్యులనుండి కూడా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల కూడా ఎవరికైనా ఎటువంటి, హక్కు, లావాదేవీలు, తనఖా, లీజు, ఋణాలు, ఆసక్తి పోలీస్ కేసులు, వివాదాలు ఉన్నా దిగువ సంతకందారుని తగిన రుజువులతో 7 రోజులలోగా సంప్రదించవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ఎటువంటి అభ్యంతరములు రాని యెడల సదరు భూమిని కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని యున్నారు. తరువాత అభ్యంతరములు తెలిపినా కూడా పరిగణించబడవు

సం/- ఎడ్విన్ కేదాసీ
ఫోన్ నం: 9951998498, 9849107570.

8_8.qxd 1/11/2026 12:13 AM Page 1



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**



**పొదిలి, జనవరి 10, ప్రభాతవార్త**
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వాఇ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శనివారం ఆయన పొదిలి మండలం దొండ్లేరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పొలాలను సమగ్రంగా సర్వే చేసి ఖచ్చితమైన హద్దులతో పాస్ పుస్తకాలను ప్రభుత్వం ముద్రించిందన్నారు. వీటిని రైతులకు పంపిణీ చేసే పక్రియను ఆదివారం నాటికి ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పాస్ పుస్తకంలో ముద్రించిన వివిధ అంశాలను రైతులకు స్వయంగా కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. హక్కుదారుని పేరు భూమి స్వభావం, విస్తీర్ణం, దాన్ని తెలిపేలా మ్యాప్‌ను పొందుపరిచిన తీరును, క్యూఆర్ కోడ్ ద్వారా వీటిని తెలుసుకునే విధానాన్ని ఆయన చెప్పారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు.

# ఆధ్యాత్మికంగా ప్రజలను సన్మార్గంలో నడిపించండి

**- శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించండి**

**- ఎస్సై ఎస్.వెంకట రమణయ్య**





**పెద్దదోర్నాల, జనవరి 10, ప్రభాతవార్త**
ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యం పెంచుతూ వారిని సన్మార్గంలో నడిపించడంలో పాస్టర్లు కీలక పాత్ర పోషించారని దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య పేర్కొన్నారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ అధ్యక్షుడిగా డీపీ యేసయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ అధ్య కార్యవర్గాన్ని ఘనంగా శనివారం స్థానిక క్రీస్తు సంఘం చర్చిలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పాస్టర్లు ఎస్సై ఎస్.వెంకట రమణయ్యను పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట రమణయ్య మాట్లాడుతూ పాస్టర్లు ఆధ్యాత్మిక బోధల ద్వారా ప్రేమ, సహనం, ఐక్యతను పెంపొందించాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోసం పాస్టర్ల సంఘం యూనియన్ నాయకులు బొప్పూరి ప్రభుదాసు, డి.యోహాను,దర్శనం పెద్ద యేసయ్య, చాట్ల శ్యామ్, తంగిరాల యాకోబు, అబ్రహం నాయక్, యోబు, శాంతి వర్ధన్, సురేష్, చంద్ర, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

# పెద్దదోర్నాల మండల పరిషత్ కార్యాలయ అసిస్టెంట్ పద్మనాభరెడ్డికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి



**పెద్దదోర్నాల, జనవరి 10, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి.పద్మనాభరెడ్డికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు శనివారం దోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలుస్వీకరించారు. నిబద్ధతతో,బాధ్యతాయుతంగా సేవలందించిన పద్మనాభరెడ్డి సేవలను గుర్తించి ఇదే కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఏవో జి.పద్మనాభరెడ్డిని ఎంపీడీవో టీఎల్ ప్రసూనాదేవి, శ్రావణ్ కుమార్ శర్మ, కార్యాలయ సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏవో జి.పద్మనాభరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదోన్నతి కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసూనాదేవి, ఓఎస్ శ్రావణ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కిబోర్డు టూ విలేజెస్

**- సంక్రాంతి సందడి మధ్య వైసీపీ ఐటీ వింగ్ ప్రజాభిమాన యాత్ర ఆరంభం**




**కనిగిరి, జనవరి 10, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఐటీ రంగంలో పని చేసే ఉద్యోగులు, నిపుణులు స్వగ్రామాలకు వచ్చే సమయంలో గ్రామ స్థాయి ప్రజలతో అనుసంధానం బలోపేతం చేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ వింగ్ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం కీ బోర్డు టు విలేజెస్ పోస్టర్‌ను శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ వింగ్ అధ్యక్షులు సునీల్‌రెడ్డి, స్టేట్ ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి, సోషల్ మీడియా ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డ అంజిరెడ్డి, అలాగే జిల్లాల ఐటీ వింగ్ అండ్ సోషల్ మీడియా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోకి చేరి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రజల సమస్యలు సేకరించడం, పార్టీ ఆత్మను గ్రామాలతో అనుసంధానం చేయడం లక్ష్యంగా రాష్ట్ర నేతలు తెలిపారు.

# వాటర్ సప్లై ఆపరేటర్‌కు విద్యుత్ షాక్ తగిలేలా కుట్ర



**సీఎస్‌పురం, జనవరి 10, ప్రభాతవార్త**
మండలంలోని వెంకటాయచెరువు గ్రామంలో గ్రామస్తులకు నీరు సరఫరా చేసేందుకు పంచాయతీ వారు ఏర్పాటు చేసిన మోటారు ఆపరేటర్‌కు విద్యుత్ షాక్ తగిలేలా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేశారు. ఈ సంఘటన శనివారం జరిగింది. బోయ మడుగుల పంచాయతీలోని వెంకటాయ చెరువు గ్రామంలో పాఠశాల వద్ద ఉన్న బోరు నుంచి గ్రామస్తులకు, ఎస్సీ కాలనీ వాసులకు నీరు సరఫరా చేస్తుంటారు. ఇందు కోసం విద్యుత్ మోటారును ఆపరేట్ చేసేందుకు గ్రామానికి చెందిన మానం రమణయ్య అనే వ్యక్తిని పంచాయతీ వారు ఏర్పాటు చేశారు. ఎప్పటి లాగే విద్యుత్ మోటార్‌ను ఆన్ చేసేందుకు శనివారం ఉదయం బోరు వద్దకు వెళ్లిన రమణయ్య అక్కడ ఉన్న విద్యుత్ వైర్లను కట్ చేసి ఇనుప పైపులకు విద్యుత్ సరఫరా అయ్యేలా ఏర్పాటు చేసి ఉండటాన్ని గుర్తించి దూరం నుంచే వెనుకకు వచ్చేశాడు. విషయాన్ని సర్పంచ్ బొట్ల చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి రమణానాయక్‌లకు తెలియజేశారు. గతంలోనూ మూడు సార్లు ఇదే విధంగా చేశారని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తనకు విద్యుత్ షాక్ తగిలేలా చేసి ఇబ్బంది పెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆపరేటర్ రమణయ్య తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లను కట్ చేయడం ద్వారా ఆపరేటర్‌కు విద్యుత్ షాక్ తగిలేలా ఏర్పాటు చేశారని, దీనిని గమనించకుండా ఉంటే ఆపరేటర్‌కు మరణం సంభవించి ఉండేదని ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ బొట్ల చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి రమణ నాయక్‌లు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై వెంకటేశ్వర నాయక్‌ను కోరగా తమకు ఎవ్వరు కంప్లైంట్ ఇవ్వలేదని అన్నారు.

# 2వ రోజున కొనసాగిన అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు



**కొరిశపాడు, జనవరి 10, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గం కొరిసపాడు మండలం, రావినూతల గ్రామంలో రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో 32వ అంతర్రాష్ట్రియ టి 20 క్రికెట్ పోటీలు రెండవ రోజున కొనసాగాయి. ఉదయం 9.30గంటలకు తిరుపతికి చెందిన స్పెక్ట్రరన్ వారియర్స్, చెన్నెయి సౌత్ జోన్ సిసి జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. మధ్యాహ్నం 1గంటకు రెండవ మ్యాచ్ ఎంఆర్‌సిసి చెన్నెయి, బెంగులూరు అకేషనల్ సిసి జట్ల మధ్య జరిగింది. ఉదయం జరిగిన మ్యాచ్‌లో చెన్నెయి సౌత్‌జోన్ సిసి జట్టు విజయసాధించారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో ఎంఆర్‌సిసి చెన్నెయి జట్టు విజయసాధించారు.

# హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్ష

**- ఎస్సై మాధవరావు**



**హనుమంతునిపాడు, జనవరి 10, ప్రభాతవార్త**
వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షిత ప్రయాణం పొందవచ్చని ఎస్సై కే.మాధవరావు అన్నారు.శనివారం సాయంత్రం కనిగిరి- వేములపాడు అడ్డరోడ్డు నందు సేఫ్టీ వారియర్స్‌తో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా వాడుతామంటూ వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.

# లోకయ్య మృతదేహానికి గాయం తిరుపతిరెడ్డి నివాళి



**హనుమంతునిపాడు, జనవరి 10, ప్రభాతవార్త**
మండలంలోని హాజీపురం గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ నందు కాకుమాను లోకయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి అక్కడికి చేరుకొని లోకయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయం సుబ్బారెడ్డి, ఏసుదాసు, ఇర్మియ, మేష, ప్రసాదు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో సెయింట్ ఆన్స్ ప్రతిభ



**వేటపాలెం, జనవరి 10, ప్రభాతవార్త**
సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల పురుషులు, మహిళల వాలీబాల్ జట్లు భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన జైత్ర 2026 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో విజేతలుగా నిలిచాయని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పురుషుల విభాగంలో వివిధ కళాశాలల నుంచి పాల్గొన్న 20 జట్లతో పోటీ పడి, ఫైనల్స్‌లో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ, నర్సాపూర్ జట్టును ఓడించి సెయింట్ ఆనన్స జట్టు విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు తెలిపారు. అలాగే మహిళల విభాగంలో 16 జట్లతో జరిగిన పోటీలలో ఫైనల్స్‌లో శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజీ జట్లను ఓడించి సెయింట్ ఆన్స్ మహిళల జట్టు విజేతగా నిలిచిందని వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్వి రమణమూర్తి, డాక్టర్ సి.సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజేత జట్లను అభినందించారు.

## దివ్యాంగులు, వృద్ధ పౌరుల సహాయ పరికరాల గుర్తింపు శిబిరం ప్రారంభం

**- పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి**



**చీరాల, జనవరి 10, ప్రభాతవార్త**
ఏఎల్ఐఎంసీఓ ఆధ్వర్యంలో చీరాల బాయ్స్ హైస్కూల్ నందు నిర్వహించిన దివ్యాంగులు, వృద్ధ పౌరుల కోసం సహాయ పరికరాల గుర్తింపు శిబిరాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. శిబిరంలోని ఏర్పాట్లను పరిశీలించి దివ్యాంగులకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా శిబిరంలో వృద్ధులు, దివ్యాంగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హరిజోన్ పబ్లిక్ స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు






**చీరాల(వేటపాలెం), జనవరి 10, ప్రభాతవార్త**
నియోజకవర్గంలోని ఆమన్నపేట పంచాయతీ పరిధిలో సాయినగర్ హరిజన్ పబ్లిక్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ పొగడదండ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముఖ్య అతిథులుగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే ఈ పండుగను పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. విద్యార్థులకు మన సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. భోగి మంటలు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలతో పాఠశాల ఆవరణమంతా పల్లెటూరును తలపించింది. అంబరాన్ని తాకిన ఈ సంబరాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను నేటి తరానికి చాటి చెప్పేలా పాఠశాల యాజమాన్యం ప్రదర్శించిన తీరు అందరిని ఆకట్టుకుంది. పండుగ వెనుక ఉన్న శాస్త్రీయ , సామాజిక కోణాలను విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను , రైతన్న పడే కష్టాన్ని, ప్రకృతి పట్ల మనకు ఉండాల్సిన కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శనల ద్వారా వివరించారు. ముఖ్యంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు, గాలి పటాల పోటీలు తెలుగువారి ఆత్మగౌరవాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలకు మన మూలాలను పరిచయం చేయడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో జరిగిన ఈ వేడుకలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. యాంత్రికంగా సాగిపోతున్న నేటి జీవనశైలిలో పిల్లలకు పండుగ వాతావరణాన్ని సామూహిక వేడుకల గొప్పతనాన్ని స్కూల్ యాజమాన్యం పరిచయం చేయడం గొప్ప విషయమని వారు కొనియాడారు. తమ పిల్లలు సంప్రదాయ కట్టుబొట్టుతో పండుగ జరుపుకోవడం చూసి మురిసిపోయారు. విద్యాబోధనతో పాటు సంస్కృతిని గౌరవించే సంస్కారాన్ని కూడా నేర్పిస్తున్నందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య గాలిపటాలు ఎగురవేసి పిల్లల్లో ఉత్సాహం నింపి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.హరిణి, ఎండీ హర్షి స్కూల్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగసముద్రంలో రోడ్డు ప్రమాదం.. మహిళకు తీవ్ర గాయాలు



**లింగసముద్రం, జనవరి 10, ప్రభాతవార్త**
లింగసముద్రం మెయిన్ రోడ్డులోని రాములవారిగుడి సమీపంలో శనివారం బస్సు ఎక్కుతున్న సమయంలో ఓ మహిళ జారిపడి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో బస్సు వెనుక టైరు మె కాలిపై ఎక్కడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగసముద్రం గ్రామానికి చెందిన కుసుమ(50) ఆమె వారి బంధువులను నెల్లూరు వెళ్లే బస్సు ఎక్కించడానికి బస్టాండ్‌కి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా బాధితురాలికి మెరుగైన వైద్యం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు.

## కనిగిరి నుంచి మార్కాపురం జిల్లా కేంద్రానికి నూతన బస్సు సర్వీసు ప్రారంభం

**కనిగిరి, జనవరి 10, ప్రభాతవార్త**
ప్రయాణికుల సౌకర్యార్థం సోమవారం ఉదయం 8గంటలకు కనిగిరి నుంచి మార్కాపురం జిల్లా కేంద్రానికి నూతన బస్సు సర్వీసును కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించనున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఆర్టీసీ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ నూతన సర్వీసుతో కనిగిరి ప్రాంత ప్రజలు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.

## అనగానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు




**అద్దంకి, జనవరి 10,ప్రభాతవార్త**
రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు రేపల్లెలో జరుగగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, సహచర శాసనసభ్యులు అశోక్‌రెడ్డి,ఏలూరి సాంబశివరావు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 51వ మహాసభలకు తరలిన యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు







**అద్దంకి, జనవరి 10,ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 51వ రాష్ట్ర మహాసభల సందర్భంగా అద్దంకి పట్టణం నుండి సుమారు 50 మంది కార్యకర్తలు శనివారం గుంటూరు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ జయ బాబురావు మాట్లాడుతూ ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ అగ్రగామిగా పోరాడుతుందని, ఉపాధ్యాయులులపై యాప్‌ల భారం ఉందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పరచాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు విడుదల చేయాలనీ కోరారు. మండల అధ్యక్షులు రత్నం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ యుటిఎఫ్ లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి యుటిఎఫ్ యూనియన్ సభ్యులంతా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగుల కోటేశ్వరరావు, శ్రీను, ముద్దపాటి, రామాంజనేయులు, రవిచంద్ర, గంగాధర్, రామారావు, శ్రీను, రాజశేఖర్‌లు వున్నారు.

# సాంబిరెడ్డి తల్లిని పరామర్శించిన అశోక్ కుమార్



**అద్దంకి , జనవరి 10, ప్రభాతవార్త**
మండలంలోని రామయపాలెం మాజీ సర్పంచ్ ఉప్పులూరి సాంబిరెడ్డి మాతృమూర్తి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా వారి గృహానికి వెళ్ళి అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ అమెను పరామర్శించారు.

# పలు రోడ్లను పరిశీలించిన వైసిపి సమన్వయకర్త

**- సంక్రాంతి వచ్చింది, గుంతలు పూట్చండి**

**- కూటమి ప్రభుత్వానికి అశోక్‌కుమార్ సూచన**





**అద్దంకి, జనవరి 10, ప్రభాతవార్త**
ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ తాముఎదో సాధించామని గొప్పలు చెప్పుకుంటూన్నారని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గంలోని పలు మండలాలలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సంక్రాంతి లోపు రోడ్లపై గుంటలు పూడ్చుతమని ప్రకటించారని, రెండవ సంక్రాంతి వచ్చినా గుంతలు పూడ్చలేదని అశోక్ కుమార్ ఎద్దేవా చేశారు. గుంతల గాయాలు కార్యక్రమం పేరుతో ముందుగా సంతమాగులూరు మండలం, కొమ్మాలపాడు-కుందుర్రు రోడ్డును పరిశీలించారు. బల్లికురవ మండలం, కొప్పెరపాడు-కొత్తూరు రోడ్డును,అద్దంకి మండలం తిమ్మాయిపాలెం-రామాయపాలెం రోడ్డును,జె.పంగులూరు మండలం,కొండమంజులూరు-కల్లంవారిపాలెం రోడ్లను పరిశీలించారు. 100రోజుల్లో గుంతలు లేని రోడ్లు అని హామీ ఏమైందని కూటమి ప్రభుత్వాని చింతలపూడి ప్రశ్నించారు. ఆయన వెంట ఆయా మండలాల కన్వీనర్‌లు ఓట్ల నాగేశ్వరరావు, దేవినేని కృష్ణబాబు, గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, కాకాని రాధకృష్ణమూర్తి, జ్యోతి హనుమంతరావు, రావూరి శ్రీనివాసరావు, తదితరులు వున్నారు.

# అంజమ్మకు కరణం, అశోక్ కుమార్ నివాళులు



**అద్దంకి , జనవరి 10, ప్రభాతవార్త**
కొండమంజులూరు గ్రామంలో బొప్పుడి అంజమ్మ దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి, కరణం బలరామకృష్ణమూర్తి, అద్దంకి వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ హాజరై అంజమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. వీరివెంట వైసిపి నాయకులు వున్నారు.

## 100 మొక్కలను డోనేట్ చేసిన రిటైర్డు జడ్జి



**అద్దంకి, జనవరి 10,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణాన్ని గ్రీన్ అద్దంకిగా మార్చాలనే సంకల్పంతో అనలుగురు చారిటబుల్‌ట్రస్టు నిర్వాహకులు రాచమల్లు శివాంజనేయులు జనవరి 1వ తేదినుంచి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపధ్యంలో రిటైర్డు జడ్జి కొత్తమాసు అచ్యూతరావు ఈ ట్రస్టు నిర్వాహకులు రాచమల్లు శివాంజనేయులుకు 100మొక్కలను డోనేట్ చేశారు.

# రోటరీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



**అద్దంకి, జనవరి 10, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆళ్వారి వెంకటరావు (వెంకటరమణ స్వీట్స్) సౌజన్యంతో ఇరువురు పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణ చంద్రరావు, సెక్రటరీ అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య,డాక్టర్ దేవ పాలన,నరసింహారావు, అద్దంకి లేవి ప్రసాద్, మలాది శ్రీనివాసరావు, పువ్వాడ రామకోటేశ్వరావు,ఊటుకూరి రామ కోటేశ్వరరావు, సంకా బాబు, పసుపులేటి ఆంజనేయులు,గూడా మహాలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద వారికి దాతల సహాయంతో, రోటరీ సంస్థ సేవా కార్యక్రమాలు చేయటంలో ముందంజలో వున్నదని అధ్యక్షులు పూర్ణచంద్ర రావు పేర్కొన్నారు. కార్యదర్శి అలహరి హరి ప్రసాద్ మాట్లాడుతూ కుట్టు మిషనులు తీసుకున్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మరమ్మత్తుల కారణంగా నేడు 31 నుండి 33 వార్డులకు మంచినీటి సరఫరాకు అంతరాయం



**చీరాల, జనవరి 10, ప్రభాతవార్త**
చీరాల పురపాలక సంఘం పరిధిలోని జాన్ పేట నందు మంచినీళ్ల సరఫరా చేయు ప్రధాన వాటర్ పైపు లైన్‌కు లీకులు ఏర్పడినందున, లీకులకు మరమ్మత్తులు చేయాల్సి ఉన్నందున ఈ నెల 11న 31 నుండి 33 వార్డులకు(జయంతి పేట, జాన్,పేట, మరియమ్మ పేట, ఐక్యనగర్) మంచినీరు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. మరలా 12వ తేదీన యధావిధిగా మంచినీరు సరఫరా చేయబడునని తెలియజేశారు. కావున 31 నుండి 33 వార్డుల ప్రజలు గమనించి పురపాలక సంఘం వారికి సహకరించాల్సిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ కే.రవికుమార్ తెలియజేశారు. తాగునీరు అత్యవసరమైనచో వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయబడునని తెలియజేశారు. వివరాలకు 9160418160 సంప్రదించాలన్నారు.

